## అతిథులకు సన్మానం





## పోటీలలో గెలుపొందిన విద్యార్థినులకు అతిథుల చేత బహుమతులు, ప్రశంసా పత్రాల ప్రదానం











పోటీలలో పాల్గొన్న విద్యార్థినులకు ప్రోత్సాహక బహుమతులను అందజేస్తున్న సభాధ్యక్షులు





జెన్నె వైష్ణవి భాషాసాహిత్య వేదిక అధ్యక్షుడు నాగేంద్ర చేతుల మీదుగా జ్ఞాపికను అందుకుంటున్న ప్రిన్సిపల్





సభా కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థినులు





# సమాజ రుగ్మతలు రూపుమాపేదే సాహిత్యం



విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న రెక్టార్ లజిపతిరాయ్

ఎస్కేయూ: సమాజ రుగ్మతలను రూపుమాపేదే సాహిత్యమని ఎస్కేయూ రెక్టార్ ప్రొఫెసర్ హెచ్.లజిపతిరాయ్ అన్నారు. కేఎస్ఎన్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో మాతృభాషా దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం జెన్నే వైష్ణవి భాషా సాహిత్య వేదిక సహకారంతో పలు కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమానికి రెక్టార్ లజపతిరాయ్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. విద్యార్థులు సాధ్యమైనంత వరకు తెలుగు మాధ్యమంలో విజ్ఞాన సముపార్జన కొనసాగించాలన్నారు. దీంతో విషయ పరిజ్ఞానం పెంపొందుతుందన్నారు. అనంతరం తెలుగు భాషా విశిష్టతపై విద్యార్థులకు నిర్వహించిన పోటీల్లో ప్రతిభ చాటిన విద్యార్థులకు బహుమతులు అందచేశారు. కార్యక్రమంలో డాక్టర్ జి.ఆంజనేయులు, జెన్నే వైష్ణవి, భాషా సాహిత్య వేదిక కో ఆర్డినేటర్ నాగేంద్ర పాల్గొన్నారు.